ప్రచురణార్థం

జులై,20 ఖమ్మం:-

ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్‌గా వి.పి.గౌతమ్ మంగళవారం ఉదయం పదవీ బాధ్యతలను స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా నియమితులైన వి.పి.గౌతమ్ మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయమునకు చేరుకున్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూధన్, కలెక్టరేట్ కార్యాలయపు పరిపాలన అధికారి, కలెక్టరేట్ కార్యాలయపు అధికారులు, సిబ్బంది నూతన కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

---

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మం వారిచే జారీచేయనైనది.









